




# కరపత్రం

SINCE 2014

శనివారం మే 09, 2026 సంపుటి : 2 సంచిక : 208 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4




## దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

### కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా

- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపనలు

**కొడంగల్,మే8 :**
దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

2 లో



## బెంగాల్ రాజకీయాల్లో
# బిజెపి శకం

- రాష్ట్ర సిఎంగా సువేందు అధికారి
- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సిఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



**కోల్‌కతా,మే8 :**
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు.

2లో..



## మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

- తొలిదశలో హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్
- తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశం
- ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ద్వారా నిధులు
- కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో నిర్ణయం

**హైదరాబాద్,మే8 :**
మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ శుక్రవారం సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని

2లో..

## పోలీస్ అధికారి భార్య హత్య

» నేపాలీ గ్యాంగ్‌గా అనుమానం
» క్లూ ఆధారంగా వేంగంగా విచారణ
» నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ వెల్లడి



**హైదరాబాద్,మే8 :**
జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనుజా (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనుజాను గురువారం రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

2లో..

## రాష్ట్రంలో దారుణంగా
# క్షీణించిన శాంతిభద్రతలు

» నరగంలో వరుస హత్యలు ఆందోళనకరం
» బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు




2లో..

**హైదరాబాద్,మే8 :**
రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతిభద్రతలు ప్రమాదకర స్థాయికి పడిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ యంత్రాంగం మొత్తాన్ని రాజకీయ కక్షసాధింపులు, ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసమే మళ్లించడం వల్లనే, ప్రజల రక్షణ, భద్రత గాలిలో కలిసిపోయిందని విమర్శించారు. శాంతిభద్రతల క్షీణతపై బీఆర్ఎస్ ప్రతినిధి బృందం డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తున్న సమయంలోనే అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే హైదరాబాద్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రాయ్ భార్య అత్యంత దారుణంగా హత్యకు గురైన వార్త రావడం దిగ్భ్రాంతికరమని పేర్కొన్నారు.

## తలసేమియా
# అంటు వ్యాధికాదు

- జన్యుపరమైన లోపంతో వచ్చే వ్యాధి
- బ్లడ్ రిలేషన్ వివాహాలతోనూ సంక్రమించే ఛాన్స్
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్,మే8**
తలసేమియా అంటువ్యాధి కాదని.. ఇది తల్లిదండ్రుల నుంచి పిల్లలకు సంక్రమించే జన్యుపరమైన వ్యాధి అని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. సమీప బంధువుల మధ్య వివాహాలు జరిగే సందర్భాల్లో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం మరింత పెరుగుతుందన్నారు. యువత వివాహానికి ముందు తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు.

మిగతాద్ది 2 లో

## డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

» రిపీటెడ్‌గా పట్టుబడితు పిడి యాక్ట్ పెట్టే ఆలోచన
» ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు
» సమీక్షలో డిజిపి సివి ఆనంద్



**హైదరాబాద్,మే7 :**
రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి చేయడమే తమ తొలి ప్రాధాన్యమని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. రిపీటెడ్‌గా డ్రగ్స్ కేసులో పట్టుబడితే పీడీ యాక్ట్ తరహా చట్టాన్ని ఉపయోగిస్తామన్నారు. రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గురువారం తొలిసారిగా ఈగల్ ఫోర్స్‌పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలోని 35 విభాగాలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. నార్కోటిక్స్‌పై అలర్ట్‌గా ఉన్నామని.. డ్రగ్స్ కట్టడి చేయడంలో మొదటి ప్రాధాన్యతతో ఉన్నామన్నారు.

2లో..

## తెలంగాణకు కేంద్ర సహకారంపై చర్చకు సిద్ధం

- కాంగ్రెస్,బిఆర్ఎస్‌లు విమర్శలు మానితే మంచిది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మే8 :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మరోసారి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అందించిన సహకారంపై వీరిద్దరికి అవగాహన లేనట్లు ఉందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో



మిగతాది 2లో

## కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

» ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలసి పర్యటన
» ముంపు ప్రాంతాలను గుర్తించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్,మే8 :**
రాజధానిలో వర్షాకాలం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అసలే ట్రాఫిక్, ఉప్పొంగే డ్రైనేజీలు.. తెరుచుకుని ఉండే మ్యాన్ హోల్స్ వెరసి వాహనదారులకు నరకప్రాయంగా ఉంటుంది. ఇక కృష్ణానగర్ నగర్ గురించి ఎంత చెప్పినా తక్కువే... చిన్నపాటి వర్షానికే రోడ్ల మీద డ్రైనేజీ ఉప్పొంగి ప్రవహిస్తూ వరదను తలపిస్తుంటుంది. ఈ క్రమంలో కృష్ణానగర్ వరద సమస్యపై హైడ్రా ఫోకస్ పెట్టింది.

మిగతాది 2లో

# పోలీస్ అధికారి భార్య హత్య

మొదటి పేజీ తరువాయి
నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. గురువారం రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ దారుణం చేసిందని తెలిపారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనుజ గ్రౌండ్ ఫో÷–లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం ఆమె హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి తనుజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని తెలిపారు. నిందితులు బ్యాక్ గేట్ నుంచి ఇంట్లోకి ప్రవేశించారని.. ఘటన అనంతరం వెనుక నుంచి పారిపోయారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.

# తలసేమియా అంటు వ్యాధికాదు

మొదటి పేజీ తరువాయి
కొత్తగా వివాహమైన దంపతులకు కూడా జన్యుపరమైన, ఇతర వ్యాధులపై అవగాహన అవసరమని వెల్లడించారు. తలసేమియా, ఇతర జన్యుపరమైన వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ప్రత్యేక స్క్రీనింగ్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే సికిల్‌సెల్ వ్యాధిపై దాదాపు 11 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన రోగులకు ప్రభుత్వ హాస్పిటళ్లలో ఉచితంగా చికిత్స, అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. తలసేమియా బాధితులకు క్రమం తప్పకుండా రక్త మార్పిడి అవసరం అవుతుందన్నారు. ఐరన్ చెలేషన్ థెరపీ వంటి చికిత్సలు కూడా అవసరం అవుతాయన్నారు. కొన్ని తీవ్రమైన సందర్భాల్లో బోన్ మ్యారో ట్రాన్స్‌ఎ÷–లాంట్ అవసరం అవుతుందని చెప్పారు. ఈ చికిత్సల ఖర్చు కుటుంబాలపై భారీ భారం అవుతుందన్నారు. అందుకే తలసేమియా, ఇతర రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి అన్ని దశల్లో అండగా ఉండడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో రెగ్యులర్ బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్స్, అవసరమైన మందులు, అధునాతన చికిత్స సౌకర్యాలను బలోపేతం చేస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లోని నిమ్స్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ఎ÷–లాంట్ వంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతర సేవలు అందించేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మంలో డే కేర్ సెంటర్లు ఉన్నాయని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# డ్రగ్స్ కట్టడి చేయడమే తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా జరిగిన ఆపరేషన్‌పై ఈ సమీక్షలో చర్చించామని వివరించారు. ఈగల్ ఫోర్స్ ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆపరేషన్‌లు నిర్వహించడం ద్వారా నిందితులను అరెస్ట్ చేసి.. వారి వద్ద నుంచి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. డ్రగ్స్ విషయంలో సరఫరాతోపాటు డిమాండ్.. ఈ రెండింటిపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఈగల్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సివిల్ ఫోర్స్ అవసరం కూడా ఉందని చెప్పారు. డ్రగ్స్ సప్లయర్స్ ఆస్తులను సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. జిల్లాలో కమిషనర్లు, ఎస్పీలు కూడా డ్రగ్స్ కట్టడిలో కీలక పాత్ర పోషించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయిలో నిఘా లోపించిందని ఈ సమీక్షా ద్వారా బహిర్గతమైందని చెప్పారు. నార్కోటిక్ ఐదు పోలీస్ స్టేషన్‌లు మంచిగా పని చేసి, ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి యూనివర్సిటీలతోపాటు విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే ఆ బాధ్యత యజమాన్యాలదేనని డీజీపీ సీవీ ఆనంద్ కుండబద్దలు కొట్టారు. రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో డీ అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాల్లో అధికారులు డ్రగ్స్ కేసుల దర్యాప్తు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమైందన్నారు. జిల్లాల్లో డ్రగ్స్ కేసుల విచారణపై అధికారులకు ఈగల్ ఫోర్స్ ద్వారా శిక్షణ ఇస్తామని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# ప్రజా సమస్యలకు వందశాతం పరిష్కారం

మొదటి పేజీ తరువాయి
రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు. మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర పక్రియ అని తెలిపారు. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయని చెప్పారు. సింగపూర్‌లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దామని అన్నారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ఎ÷–లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. 'నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్తాం.. ఈ విధానం నేటి నుంచి నాతో మొదలవుతుంది' అని సీఎం పేర్కొన్నారు. బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ.. వారానికో శంకుస్థాపన జరుగుతోందన్నారు. వేగంగా పనిచేయాలని.. అంతే వేగంగా అభివృద్ధి చూపించాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించవచ్చన్నారు. జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలని తెలిపారు. కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశానని... ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చామని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# రాష్ట్రంలో దారుణంగా క్షీణించిన శాంతిభద్రతలు

మొదటి పేజీ తరువాయి
అంతేకాకుండా, నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో నడిరోడ్డుపై ఒక యువకుడిని అతి దారుణంగా కత్తితో పొడిచి చంపిన ఘటన నగరాన్ని ఉలిక్కిపడేలా చేసిందని, ఇది సామాన్య పౌరుల్లో పెరుగుతున్న అభద్రతా భావానికి అద్దం పడుతోందని స్పష్టం చేశారు. నేరాల నివారణ, ప్రజా భద్రతపై దృష్టి పెట్టాల్సిన పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ తీరును విమర్శించే సోషల్ మీడియా గొంతులపై అక్రమ కేసులు బనాయించేందుకు వాడుకుంటోందని ఆరోపించారు. 'పోలీస్ వ్యవస్థను రాజకీయ కక్షసాధింపు చర్యలకు వాడుకోవడం వల్లనే శాంతిభద్రతలు కుప్పకూలాయని' స్పష్టం చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న నేరాలు, సైబర్ నేరాలు భారీగా పెరిగినట్లు తాజా ఎన్‌సీఆర్‌బీ నివేదికలు చెబుతున్నాయని, ఇది ప్రస్తుత ప్రభుత్వ పాలనా వైఫల్యానికి నిదర్శనమని కేటీఆర్ గుర్తుచేశారు. హోం శాఖను కూడా తన వద్దే ఉంచుకున్న రేవంత్ రెడ్డి ప్రజల ఆస్తిపాస్తులను, ప్రాణాలను రక్షించడంలోనూ, శాంతిభద్రతలను కాపాడటంలోనూ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాజకీయ వేధింపులు ఆపి, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, ప్రజల్లో భరోసా కల్పించేలా వ్యవహరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బెంగాల్ రాజకీయాల్లో బిజెపి శకం

మొదటి పేజీ తరువాయి
294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపూర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయి (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపూర్, పురూలియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్–2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు. దీంతో 2020 చివర్లో అనూహ్యంగా తృణమూల్‌ను వీడి భాజపాలో చేరారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున నందిగ్రామ్ నుంచి బరిలోకి దిగిన సువేందు.. మమతను ఓడించారు. అనంతరం రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో భవానీపూర్‌లో మమతను మరోసారి ఓడించి, ఇప్పుడు ఏకంగా బెంగాల్ సీఎంగా బాధ్యతలు చేపట్టడానికి సిద్ధమయ్యారు.

# కృష్ణానగర్ వరదకు పరిష్కారం చూపుతాం

మొదటి పేజీ తరువాయి
కృష్ణానగర్ వరద సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. కృష్ణానగర్‌లో కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరం చేసింది హైడ్రా. స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్‌తో కలిసి పనులను పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల వరద కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అధికారులు. నాలాల్లో డీసిల్టింగ్ పనుల్లో జీహెచ్ఎంసీతో కలిసి హైడ్రా భాగస్వామ్యం వహిస్తోంది. ఎగువ ప్రాంతాలైన జూబ్లీహిల్స్, వెంకటగిరి నుంచి వచ్చే మట్టి కారణంగా సమస్య తీవ్రత పెరుగుతోందని అంటున్నారు అధికారులు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తొలగింపు చర్యలు చేపట్టామని అన్నారు. కృష్ణానగర్ వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రత్యామ్నాయ వరద కాలువ నిర్మాణంపై ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటున్నారని..8 నుంచి 9 అడుగుల లోతున్న కాలువల్లో 6 నుంచి 7 అడుగుల మేర పూడిక పేరుకుపోయిందని తెలిపారు అధికారులు. అవసరమైతే స్లాబులు తొలగించి పూర్తి స్థాయిలో పూడిక తొలగిస్తామని స్పష్టం చేశారు కమిషనర్ రంగనాథ్. నాలాపై నిర్మించిన ఒకటి రెండు ఇళ్లను గుర్తించామని... తప్పనిసరి పరిస్థితి వస్తేనే తొలగింపు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇళ్ల ఖాళీ చేయించటానికి ముందు నోటీసులు, తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు కమిషనర్ రంగనాథ్. 2021 తర్వాత పూర్తి స్థాయిలో పూడిక తీత పనులు జరగలేదని అంటున్నారు స్థానికులు. గతేడాది వర్షాకాలంలో హైడ్రా మెట్ టీమ్స్ కొంత మేర పూడిక తొలగించారని..ఈసారి వేసవిలోనే పనులు ప్రారంభించి వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు కమిషనర్. స్లాబులు తొలగించిన ప్రాంతాల్లో బలమైన గ్రిల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు కమిషనర్ రంగనాథ్.

# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి
దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# మూసీ తొలిదశ పనులకు 7,055 కోట్లు

మొదటి పేజీ తరువాయి
ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు సహకారం తీసుకోనున్నారు. నిర్మాణాలపై ప్రభావం లేని 5.కి.మీ మేర పనులు ప్రారంభించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్ మార్చాలని మంత్రులు సూచించారు. మూసీ ప్రాజెక్టు పనులను ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభించి 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. ఎవరికీ ఇబ్బంది లేకుండా చేపట్టాలన్నారు. వర్షాకాలంలో పనులకు ఆటంకం లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. మూసీపై రబ్బర్ డ్యామ్ నమూనాలను ఈ సందర్భంగా ఉపసంఘం పరిశీలించింది.

# ఎపి ఈసెట్ ఫలితాలు విడుదల

పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తయిన విద్యార్థులు బీటెక్ ద్వితీయ సంవత్సర ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ ఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 23న ఈసెట్ జరగ్గా.. 32,434 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 29,750 మంది(91.27 శాతం అర్హత సాధించారు.

# ఇండీ కూటమికి బీటలు

- కూటమి నుంచి వైదొలగిన డిఎంకె
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ పార్టీ

తమిళనాడు రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. విజయ్ టివికెకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఘాటుగా విమర్శించిన డిఎంకె ఇండి కూటమి నుంచి బయటకు వచ్చింది. ఈ మేరకు ఇండీ కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. ఇక కాంగ్రెస్‌తో తమ పొత్తు ముగిసినట్లేనని వెల్లడించింది. తమకు లోక్‌సభలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని స్పీకర్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి తాజాగా లేఖ రాశారు. కాంగ్రెస్ ఎంపీల పక్కన కూర్చోలేమని అందులో పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత టీవీకేకు కాంగ్రెస్ మద్దతు తెలపడంతో డీఎంకే ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంపై డీఎంకే ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నుంచి ఆ పార్టీ వైదొలగడాన్ని ఖండించారు. కూటమికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి ద్రోహం చేసిందని.. పాత రాజకీయ స్వభావాన్ని ఆ పార్టీ మార్చుకోలేదని ఆక్షేపించారు. కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ద్రోహాన్ని అధిగమించి బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం వ్యతిరేకించారు. స్వలాభాల కోసం కూటమి నేతలను వదులుకోవడం సరైన చర్య కాదన్నారు.

# రాయలసీమ కాదు...రాయల్ సీమ

- రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ఎక్స్‌లో బాబు పోస్ట్

ఏపీకి ప్రపంచ ప్రఖ్యాత ఐకానిక్ మోటార్ సైకిల్ బ్రాండ్ 'రాయల్ ఎన్‌ఫీల్డ్' రాబోతోంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ రాకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'రాయలసీమ ఇప్పుడు రాయల్‌సీమ' అనే టైటిల్‌తో రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్ ఉన్న ఫొటోను సీఎం చంద్రబాబు షేర్ చేశారు. ఈ ఫొటోకి 'రాయలసీమకు దూసుకువస్తున్న రాయల్ ఎన్‌ఫీల్డ్' అంటూ క్యాప్షన్ పెట్టారు. రెండు రోజుల క్రితం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ).. రాయల్ ఎన్‌ఫీల్డ్ తయారీ పరిశ్రమకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్ట్ కోసం సత్యవేడు పరిధిలోని వన్నెలూరు, రాళ్లకుప్పం గ్రామాల్లో సుమారు 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 5,000 మంది యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. గురువారం జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఏపీకి రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రావడంపై సీఎం చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కాలేజీ రోజుల్లో బు÷–లలెట్ బండి నడిపిన సంగతులను సీఎం గుర్తుచేసుకున్నారు. 'కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశా.. ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చాం' అంటూ ఆనాటి జ్ఞాపకాలను చంద్రబాబు పంచుకున్నారు.

# యువకుడి దారుణ హత్యతో ఉద్రిక్తత

- యువతి ఇంటి ముందు తల్లిదండ్రుల ఆందోళన
- హంతకులను పట్టుకుంటామన్న పోలీసులు

సికింద్రాబాద్ చిలకలగూడలో ఓ యువకుడి దారుణ హత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. బీటెక్ విద్యార్థి యువన్‌ను కొందరు దారుణంగా చంపేశారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. యువతి ఇంటి వద్ద యువన్ తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను తమకు అప్పగించాలంటూ డిమాండ్ చేశారు. యువతి కుటుంబసభ్యులే యువన్‌పై దాడి చేసి, కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపేశారని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. యువతి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. గురువారం యువన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. అనంతరం కత్తులతో, మారుణాయుధాలతో యువన్‌పై దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యువన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం యువన్ కుటుంబసభ్యులు యువతి ఇంటి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, నిందితులను అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. యువన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య మీడియాకు తెలియజేశారు. 'రాత్రి 8:30 గంటల సమయంలో యువన్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ప్రేమ వ్యవహారం హత్యకు కారణంగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి కుటుంబం గతంలో సీతాఫల్‌మండిలో ఉండేది. ఆ సమయంలోనే యువతి, యువన్‌కు మధ్య ప్రేమ మొదలైంది. జవహర్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో నాలుగు నెలల క్రితం అక్కడికి యువకుడి కుటుంబం షిఫ్ట్ అయ్యింది. గతరాత్రి స్నేహితులతో కలిసి యువన్ మ్యాచ్ చూస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేశారు. యువన్‌కు తీవ్రమైన కత్తిపోట్లు అయ్యాయి. ఆస్పత్రికి తరలించాక మరణించాడు. హత్యలో పరమేశ్ అనే వ్యక్తితో పాటు మరో ఐదు మంది పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. త్వరలో నిందితులను అరెస్ట్ చేస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం. నిందితులకు డ్రగ్స్ అలవాటు ఉందా లేదా అని పరీక్షలు చేస్తాం. ఇప్పటికీ మృతుడు, ప్రేమించిన యువతి మాట్లాడుకుంటున్నారా? లేదా అని తెలియాల్సి ఉంది. హత్య కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాం.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం మే 09, 2026

# తమిళనాడు.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో

# కనిపించని రాజకీయ అదృశ్య శక్తులు ఎవరు?

**శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్**

▪ **భారత రాజకీయాలలో కనిపించని అదృశ్య శక్తి డీప్ స్టేట్**

సమకాలీన భారత రాజకీయాలను ఇప్పుడు కొత్త కోణంలో చూడడము మొదలైంది.ఆ దృష్టి కోణాన్ని మనము తెలుసుకోవలసిన అవసరం కూడా ఉన్నది.తమిళనాడులో, పశ్చిమ బెంగాల్ లో 2026 అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయి.

▪ **బెంగాల్లో బిజెపి క్లియర్ మెజారిటీ సాధించింది.తమిళనాడులో తమిళ వెట్రిగ కజకం మెజారిటీకి కొద్ది దూరంలో ఆగిపోయింది**

▪ **తమిళనాడులో టివికే అధికారం కొరకు ప్రయత్నాలు చేస్తున్నది.. రేపు పశ్చిమ బెంగాల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతున్నది**

ఈ ఎన్నికల్లో దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తూ వస్తున్న విదేశీ శక్తులు మతోన్మాద శక్తులు వాటి కుట్రలు ప్రజలకు కనిపించవు.రాజకీయ పార్టీలు, అభిమాన రాజకీయ నాయకులు, వారి ఉపన్యాసాలలో భావోద్వేగాలు మాత్రమే మనకు కనిపిస్తాయి.

▪ **కనిపించని అదృశ్య శక్తుల ప్రభావం రాజకీయాల్లో ఘననీయంగా ఉంటుంది**

ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల పోరాటం, ఫలితాల గురించి మనం తెలుసుకోవలసి ఉంది.

▪ **పశ్చిమ బెంగాల్లో 15 ఏళ్లు అధికారం అనుభవించిన మమతా బెనర్జీ పాలన తీరు గమనిస్తే ఆమె పచ్చి అధికార దాహం ఉన్న వ్యక్తిగా అందరికీ అర్థమవుతుంది.అధికార దాహం మాత్రమే అనడం ఆమెను గౌరవించినట్టే అవుతుంది.. అధికారాన్ని మించి రాక్షస పాలన కొనసాగించింది మమతా బెనర్జీ**

2021 ఎన్నికల తరువాత బిజెపి పార్టీ కార్యకర్తలను, అభం శుభం తెలియని హిందువులను ఊచకోత కోయడము మనం చూసాము. వందలాది స్త్రీలను మానభంగాలు చేసిన చరిత్ర చూశాము.2026 ఎన్నికల్లో బెంగాల్ ను మళ్లీ చెరబట్టడానికి ఐప్యాక్ పేరుతో ఒక స్వతంత్ర ఎన్నికల నిర్వహణ వ్యవస్థను ఏర్పరచుకున్న తృణమూల్ కాంగ్రెస్ కుట్రలు సామాన్య భారతీయులకు అర్థం కాదు.

Indian Political Action Committee..IPAC పేరుతో మొత్తం ఎన్నికల పోలింగ్ ప్రక్రియను నియంత్రించడానికి ఒక రాక్షస ముఠాను తయారు చేసుకున్న మమతా బెనర్జీ వ్యవహారాలన్నీ బిజెపి విజయం తర్వాత బయటపడుతున్నాయి.

ఈ ఐప్యాక్ అనే సంస్థలో ప్రతి పోలింగ్ బూత్ లో మనుషులు వారి బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించి ప్రతిఘటన సినిమాలో "మీ ఓట్లు మేమే వేసాం.. వెళ్లిపోండి" అనే రౌడీలలా సాయుధ హింస ముఠాలను ఏర్పరిచి ఓటర్లను భయపెట్టి, ఎదురు నిలిచిన వారిని బెదిరించి, కొట్టి, అవసరమైతే చంపే మొత్తం ఎన్నికలను తారుమారు చేసి గెలిచే




ఒక సమాంతర వ్యవస్థను నిర్మించిన మమతా బెనర్జీ రాక్షస పాలన గురించి మన తెలంగాణలో ఏ ఒక్క మీడియా సంస్థ గాని, ఏ ఒక్క జర్నలిస్టు గాని, స్వతంత్ర జర్నలిస్టుగా చెప్పుకునే వారు గానీ ఒక్క సమాచారం కూడా ప్రజలకు నిజాయితీగా అందించడం లేదు

తెలంగాణలో, తెలుగు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు మొత్తం తమిళనాడు రాజకీయ పరిణామాల గురించి మాత్రమే ప్రచారం చేస్తూ వచ్చారు.

▪ **ఇక్కడ తెలంగాణలో కేవలం తమిళనాడు బిజెపి పనితీరును విశ్లేషిస్తూ, తమిళనాడు గవర్నర్ వ్యవహార శైలిని తప్పుపడుతూ మాత్రమే క్షణక్షణం బులెటిన్స్ విడుదల చేస్తూ వచ్చారు**

▪ **పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బంగ్లాదేశ్, అమెరికా CIA, పాకిస్తాన్ ISI లు కలిసి మమతా బెనర్జీని మళ్లీ గెలిపించి ఈసారి విశాల బంగ్లాదేశ్ ఏర్పాటు చేయడానికి విశ్వ ప్రయత్నం జరిగింది. ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికాకు చెందిన "డీప్ స్టేట్" పర్యవేక్షించింద్ని**

▪ **పశ్చిమబెంగాల్ మరియు తమిళనాడు ఎన్నికలలో డీప్ స్టేట్ నిధులు పుష్కలంగా ప్రవహించాయని వార్తలు వెనుబడ్డాయి**

▪ **భారతదేశ ఇంటలిజెన్స్ వ్యవస్థ, సిఐడి వ్యవస్థ.. మన దేశానికి సహకరించే విదేశీ ఇంటెలిజెన్స్ వ్యవస్థల సహకారంతో ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి క్రోడీకరిస్తూ బెంగాల్ ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోరాడింది**

గత దశాబ్ద కాలంగా కేవలం బిజెపి పార్టీ ఒక్కటే దేశ వ్యతిరేక కుట్రలను పసిగడుతూ వ్యతిరేకిస్తూ చేదిస్తూ పనిచేస్తూ వస్తున్నది.

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మమతా బెనర్జీ నేను రాజీనామా చేయను. మేము ఓడిపోలేదు. నైతికంగా మేము గెలిచాము అంటూ భారత రాజ్యాంగ వ్యవస్థను, భారత చట్టాలను, భారత ఎన్నికల వ్యవస్థను వ్యతిరేకిస్తూ వచ్చిన విషయాన్ని అందరూ చూశారు.

▪ **బెంగాల్ లో బిజెపి గెలుపును జీర్ణించుకోలేని,బంగ్లాదేశ్‌కు చెందిన జమాయతే ఇస్లామి నాయకుడు సల్మాన్ హుదా, మమతా బెనర్జీ రాజీనామా చేయకూడదని, అవసరమైతే ఢిల్లీపై యుద్ధం ప్రకటించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. మమతా బెనర్జీ బెంగాల్‌ను భారత్ నుండి వేరు చేస్తున్నట్లు ప్రకటిస్తే బంగ్లాదేశ్‌లోని 17 కోట్ల మంది ముస్లింలు ఆమెకు మద్దతు ఇస్తారని కూడా ఆయన పేర్కొన్నారు**

▪ **అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, బెంగాల్ ఎన్నికల్లో బిజెపి సాధించిన విజయాన్ని "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. వైట్ హౌస్ ప్రతినిధి కుష్ దేశాయ్ ప్రకారం, ట్రంప్ ప్రధాని మోదీకి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తూ, ఆయన వంటి నాయకుడు ఉండటం భారతదేశ అదృష్టమని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి**

ట్రంప్ మోడీకి ఫోన్ చేసిన విషయం వెనకాల ఉన్న రాజకీయ నేపథ్యం కారణాలు ఏమై ఉంటాయి? ట్రంప్ ఒక దేశానికి అధ్యక్షుడు. మోడీ భారతదేశానికి ప్రధానమంత్రి. భారతదేశ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే మోడీకి ఏ దేశ నాయకుడైనా అభినందనలు తెలుపుతాడు.కానీ విచిత్రంగా, భారతదేశంలోని ఒక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయాన్ని మోడీని కీర్తించడం వెనక ట్రంప్ భీతి ఏమిటి? భారతదేశ తీర రాష్ట్రాలలో పాగావేసిన విదేశీ మతోన్మాద శక్తులు మనదేశంలో అల్లకల్లోలం సృష్టించి దేశాన్ని బలహీనపరిచి, మరో దేశ విభజనలు జరపడానికి నిరంతరం ప్రయత్నిస్తూ వస్తున్నాయి.

▪ **పాకిస్తాన్ ఐఎస్ఐ ఏజెంట్లు జిహాదీలతో కలిసి బంగ్లాదేశ్ లోని ఇస్లాం మతోన్మాద శక్తులు పశ్చిమబెంగాల్ ను హస్తగతం చేసుకోవాలని ఆక్రమించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తూ వచ్చాయి**

▪ **ఇస్లాం మతానికి చెందిన మతోన్మాద శక్తులు ఎంత ప్రమాదకరమో, ప్రజాస్వామ్య దేశం పేరిట అమెరికా బ్రిటన్ లాంటి క్రైస్తవ ఆదిపత్య దేశాలు క్రైస్తవ మతాన్ని అడ్డం పెట్టుకుని జరుపుతున్న కుట్రలు ఇప్పుడిప్పుడే సామాన్యులకు కూడా అర్థం అవుతున్నాయి**

అయినదానికి కాని దానికి సొల్లు వాదనలు వినిపిస్తూ పుంఖాను పుంఖాలుగా వీడియోలు, వార్తలు ప్రసారం చేసే భారతదేశంలోని విదేశీ భావదాస్య శక్తులు ఒక్కరు కూడా బెంగాల్ లో బిజెపి గెలుపు గురించి సవివరమైన వార్తలు అందించలేదు.

మమతా బెనర్జీ హత్య రాజకీయాలను దుర్మార్గాలను దేశద్రోహ పాలనను తెలుగు నెలలోని ఏ ఒక్క పాత్రికేయుడు ఖండించలేదు మమతా బెనర్జీ ఓటమిని జీర్ణించుకోలేని సూడో లెఫ్ట్ లిబరల్ ప్రజాస్వామ్య శక్తులు ఒక్కరు కూడా దేశానికి అనుకూలమైన లోతైన వ్యాసాలు, వార్తలు అందించలేదు.

▪ **పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఓడిపోయిన తృణమూల్ కాంగ్రెస్ మమతా బెనర్జీ గురించి ప్రస్తావించడానికి మనసొప్పని ఈ కుహనా లెఫ్ట్ లిబరల్ ప్రజాస్వామ్య పాత్రికేయులు తమిళనాడు గురించి ఎడతెగని సీరియల్ వార్తలను ప్రచారం చేస్తూ వచ్చారు**

తమిళనాడులో టీవీకె పార్టీ పట్ల ప్రేమ ఒలకబోస్తూ నిరంతరంగా వెలువడుతున్న విజయ్ అనుకూల వార్తలు కూడా ప్రజల్లో అనుమానాలను, ఆలోచనలను రేకెత్తించాయి.

▪ **తమిళనాడులో TVK పార్టీ విజయం వెనుక 'డీప్ స్టేట్' అనుమానాల్ను**

తమిళనాడు ఎన్నికల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (TVK) పార్టీ 107 సీట్లను గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది

స్టాలిన్ ఓటమి: కొలత్తూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్, ౹ఎఖ అభ్యర్థి వి.ఎస్. బాబు చేతిలో ఓడిపోయారు.

**డీప్ స్టేట్ పాత్రపై అనుమానాలు**

▪ **రాజకీయ విశ్లేషకులు మరియు సోషల్ మీడియాలో డీప్ స్టేట్ (అదృశ్య శక్తులు) పాత్రపై చర్చలు నడుస్తున్నాయి. సంప్రదాయ ద్రావిడ రాజకీయాల (DMK, AIADMK) ఆధిపత్యాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ లేదా జాతీయ స్థాయి శక్తులు విజయ్ కు మద్దతు ఇచ్చాయనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో స్టాలిన్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత (Anti-incumbency) మరియు యువతలో విజయ్ క్రేజ్ ఈ భారీ విజయానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి**

పశ్చిమ బెంగాల్ లో ముస్లిం జిహాదీలు కుట్రలు చేస్తే...తమిళనాడు లో క్రైస్తవ మతోన్మాద శక్తులు విశేషమైన పాత్ర పోషించాయని ప్రజలకు అర్థమైంది.

▪ **కాంగ్రెస్ మతోన్మాద రాజకీయాలు**

తమిళనాడులో కాంగ్రెస్ స్టాలిన్ పార్టీ డిఎంకె కూటమిలో ఉంది. స్టాలిన్ క్రైస్తవుడు రాహుల్ గాంధీ క్రైస్తవుడు.డిఎంకేతో కాంగ్రెస్ కలిసి ఉండటం వెనక ఈ క్రైస్తవ మత అభిమానము ముఖ్యమైనది.కానీ.. డీఎంకే కరుడుగట్టిన ద్రావిడ వాదంతో కాంగ్రెస్ ఎదుగుదలకు అడ్డంగా ఉంది.. టీవీకే పార్టీ స్థాపించిన విజయ్ కూడా క్రైస్తవుడు.విజయ్ రాజకీయాలకు కొత్త. పేరున్న సినిమా నటుడు. యువతలో విజయ్ కి ఉన్న అభిమానాన్ని సొమ్ము చేసుకోవడానికి ఎన్నికలకు ముందే కాంగ్రెస్ ప్రయత్నించింది.విజయ్ ని సపోర్ట్ చేస్తున్న డీప్ స్టేట్ కాంగ్రెస్ ను నిలువరించి డిఎంకెతో పొత్తు ఉండడానికి ఒప్పించింది అని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. డీఎంకే కూటమిలో కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలను కలిపి సీట్లు పంచుకొని డిఎంకె పోటీ చేసే స్థానాలు తగ్గించి.. కూటమి విజయ అవకాశాలను దెబ్బతీయాలని డీప్ స్టేట్ నిర్వాహకులు కాంగ్రెస్ ఒప్పించారు.

▪ **డీప్ స్టేట్ అంచనాలను నిజం చేయడానికి పెద్ద ఎత్తున నిధులు టీవీకే పార్టీకి అందించారని విశ్లేషకులు కచ్చితంగా చెబుతున్నారు**

భారతదేశ తీర రాష్ట్రాలు అన్ని ఉగ్రవాదులకు తీవ్రవాదులకు అడ్డాలుగా మార్చి దేశ అంతర్గత శాంతిభద్రతలను దెబ్బతీసి భారతదేశాన్ని ముక్కలు ముక్కలు చేయాలని విదేశీ శక్తులు తీవ్రంగా ప్రయత్నించాయి. గత ప్రభుత్వాలు అన్ని ఉదాసీనంగా పాలన కొనసాగించాయి. అధికారమే పరమావదిగా దేశభద్రతను గాలికి వదిలేసాయి.బిజెపి ప్రవచిస్తున్న జాతీయవాదాన్ని చులకన చేసి వింత వింత వాదాలను ప్రచారం చేస్తూ వచ్చాయి విపక్షాలు.ఈ ప్రతికూలతల నుండి పంజాబ్ రాజస్థాన్ గుజరాత్ మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు కేరళ ఒరిస్సా పశ్చిమబెంగాల్ వరకు సముద్ర తీరం వెంబడి ఉన్న అన్ని రాష్ట్రాలలో జాతీయవాద ప్రభుత్వాలు నెలకొల్పడమే తక్షణ కర్తవ్యం గా పనిచేస్తూ వచ్చిన భారతీయ జనతా పార్టీ అంకితభావాన్ని ప్రజలు ఆదరిస్తున్నారు. తూర్పు భారతదేశానికి చెందిన పశ్చిమ బెంగాల్లో మొత్తానికి బీజేపీ అధికారాన్ని కైవసం చేసుకోగలిగింది.దక్షిణ భారతదేశానికి చెందిన పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో రాజకీయ ఉనికి కొరకు అధికారం కొరకు బిజెపి పనిచేస్తున్నది.పెరియార్ రామస్వామి వంటి తమిళ నాయకులు బ్రిటిష్ వారు ప్రవచించిన ద్రావిడ వాదాన్ని తలకెత్తుకొని తమిళనాడులో ద్రవిడ ఉద్యమాన్ని బలంగా నిర్మించారు.ద్రవిడ వాదం బలహీనమైతున్న విషయాన్ని పసిగట్టిన డీప్ స్టేట్ మళ్లీ టీవీకే పార్టీ విజయ్ ని యువతకు ప్రతినిధిగా తమిళనాడులో నెలకొల్పి దేశ వ్యతిరేక రాజకీయ కార్యకలాపాలకు కేంద్రంగా తయారు చేస్తున్న విషయము స్పష్టమవుతున్నది.

భారతీయ జనతా పార్టీ తమిళనాడులో ఏ విధంగానైనా బలపడాలని తీవ్రంగా కృషి చేస్తున్నది.

▪ **2026 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తనకు తాను త్యాగాలు చేసి ద్రవిడ వాదాన్ని ముక్కలు చేయగలిగింది**

తమిళ వెట్రిగ కజగం పార్టీ మెజారిటీకి దగ్గర గా వచ్చి ఆగిపోయింది.సనాతన ధర్మాన్ని ఒక వ్యాధిగా వర్ణించి నిర్మూలించాలని వాగిన డిఎంకె పార్టీని బిజెపి రాజకీయ వ్యూహం నిలువరించింది.కానీ అనూహ్యంగా క్రైస్తవ లాబీకి చెందిన విజయ్ టీవీకె పార్టీ సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఎదిగింది.ఇప్పుడు తమిళ రాజకీయాలలో భవిష్యత్తులో ఊహించని పరిణామాలు సంభవించడం మనం చూస్తాము.తూర్పు భారతదేశంలో పెద్దదైన పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని బిజెపి కైవసం చేసుకున్నది.పశ్చిమ భారతదేశానికి చెందిన పెద్ద రాష్ట్రం మహారాష్ట్రను బిజెపి కైవసం చేసుకున్నది.ఉత్తర భారతదేశానికి చెందిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాన్ని బిజెపి కైవసం చేసుకున్నది.ఇక దక్షిణ భారతదేశానికి చెందిన పెద్ద రాష్ట్రం తమిళనాడు కూడా బిజెపి కైవసం చేసుకోవడానికి తీవ్ర కృషి జరుగుతున్నది రాజకీయ ఎత్తుగడలో తన లక్ష్యాన్ని చేరుకోవడానికి బిజెపి ఒకవైపు.. ద్రవిడ వాదము క్రైస్తవ వాదము పేరుతో తమిళనాడును గుప్పిట పట్టడం కొరకు డీప్ స్టేట్ ఒకవైపు చేస్తున్న కృషిలో భారతదేశం గెలవాలని మనం కోరుకోవాలి

▪ **రాజకీయ నాయకులపై అభిమానం.. రాజకీయ పార్టీలపై అభిమానం కంటే ఉత్తమమైన జాతీయ అభిమానమే దేశాన్ని కాపాడుతుంది**

# కాకతీయ వారసత్వంపై బుల్డోజర్ నీడ

**చరిత్రను కాపాడలేని పాలనకు ఇది నిదర్శనం**

తెలంగాణ చరిత్రను ప్రపంచ పటంలో నిలబెట్టిన మహోన్నత రాజవంశం కాకతీయులు. వారి పాలన అంటే ముందుగా గుర్తుకు వచ్చేది అద్భుతమైన శిల్పకళ, ఇంజినీరింగ్ నైపుణ్యం, ఆధ్యాత్మిక వైభవం, కళాసంపద. వేలాది రాతి శిల్పాలు, దేవాలయాలు, కోటలు నేటికీ వారి ప్రతిభకు సజీవ సాక్ష్యాలుగా నిలిచాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం లేని కాలంలోనే వారు నిర్మించిన కట్టడాలు ప్రపంచాన్ని ఆశ్చర్యపరచే స్థాయిలో ఉన్నాయి. అయితే కాలగమనంలో ఈ చారిత్రక సంపద నిర్లక్ష్యానికి గురవుతూ నశన అంచుకు చేరడం బాధాకరం.

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం అశోక్‌నగర్ సమీపంలోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం ధ్వంసం కావడం కేవలం ఒక ఆలయం కూల్చివేత కాదు; అది తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించాల్సిన పరిస్థితి. సుమారు 800 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ కట్టడం రాష్ట్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఉండటం మరింత ఆందోళనకరం. సంరక్షించాల్సిన సంస్థలే మౌనంగా ఉండగా చారిత్రక వారసత్వం కళ్లముందే కుప్పకూలడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

ఈ ఆలయానికి సంబంధించిన శాసనం ఇప్పటికే "వరంగల్ జిల్లా విజ్ఞాన సర్వస్వం", "శాసన సంపుటులు", "ూఅఅఋఝశ్రీ =వఝూశీతీ శీఅ ఋఝూఅస్త్రతీఝఋఝూష్ట్రఎ" వంటి ఆధార గ్రంథాల్లో



నమోదై ఉంది. క్రీ.శ. 1232 ఫిబ్రవరి 7 తేదీకి చెందిన తెలుగు శాసనంలో మైలిసెట్టి కుమారుడు అప్పిసెట్టి సోమనాథదేవుని నిత్య దీపారాధన కోసం రెండు మాడలు దానం చేసినట్లు పేర్కొనబడింది. ఆ నిధిని వడ్డీకి ఇచ్చి వచ్చిన ఆదాయంతో ఆలయ సేవలు కొనసాగించాలని ఏర్పాటు చేసినట్లు వివరించడం కాకతీయుల కాలంలో ఉన్న సమర్థమైన దేవాలయ పరిపాలన వ్యవస్థను స్పష్టంగా తెలియజేస్తోంది.

శాసనంలో కాకతీయ మహారాజాధిరాజు గణపతిదేవుణ్ణి "శ్రీమన్మహారాజాధిరాజులైన" అని సంబోధించడం విశేషం. "రాజగజకేసరి", "దాయగజకేసరి" వంటి బిరుదులు కాకతీయుల సార్వభౌమాధికారాన్ని ప్రతిబింబిస్తాయి. అశోక్‌నగర్, గుడితండా, దిచ్చకుంట ప్రాంతాల్లో లభించిన శాసనాలు తెలంగాణ చరిత్రకు అమూల్యమైన ఆధారాలు.

అలాంటి చారిత్రక సంపదను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కానీ ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం పూర్తి విరుద్ధం. పునరుద్ధరణ పేరుతో ప్రారంభమైన పనులు మధ్యలోనే ఆగిపోవడం, శిథిలావస్థకు చేరిన కట్టడాలను నిర్లక్ష్యం చేయడం, చివరకు బుల్డోజర్లతో నేలమట్టం చేయడం చరిత్ర పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని బయటపెడుతోంది. వరదలు, ప్రకృతి విపత్తులను తట్టుకుని వందల ఏళ్లుగా నిలిచిన మట్టికోట, శివాలయం ప్రభుత్వ యంత్రాంగం చేతుల్లో కూలిపోవడం మరింత విషాదకరం.

ఇది కేవలం అశోక్‌నగర్ సమస్య మాత్రమే కాదు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అనేక కాకతీయ కట్టడాలు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. సంరక్షణ లేకపోవడం, నిధుల కొరత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువైన వారసత్వ కట్టడాలు కనుమరుగవుతున్నాయి. ఒకవైపు తెలంగాణ అస్తిత్వం, సంస్కృతి గురించి గొప్పలు చెప్పుకుంటూ మరోవైపు ఆ చరిత్రకు ప్రాణం పోసిన కట్టడాలను కాపాడలేకపోవడం ప్రభుత్వ వైఫల్యమే.

ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు సంపాదించే సామర్థ్యం ఉన్న కాకతీయ నిర్మాణాలను పరిరక్షించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. చారిత్రక కట్టడాల ధ్వంసాన్ని వెంటనే నిలిపివేసి, నిపుణులతో సమగ్ర అధ్యయనం చేపట్టి శాస్త్రీయ పద్ధతిలో పునరుద్ధరణ కార్యక్రమాలు ప్రారంభించాలి.

## నూతన డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**కరపత్రం ప్రతినిధి చీఫ్ బ్యూరో, మే 8**



తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్‌ను టీ–పీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీవీ ఆనంద్ నిజాయితీ, నిబద్ధత, మానవతా విలువలు కలిగిన సమర్థ ఐపీఎస్ అధికారిగా ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. క్రీడాకారుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉన్న ఆయన నాయకత్వంలో రాష్ట్ర పోలీసు శాఖ మరింత పారదర్శకంగా, సంస్కరణల దిశగా ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టి, వారిని సక్రమ మార్గంలో నడిపించేందుకు పోలీసు శాఖ మరింత చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత భవిష్యత్తు కోసం డీజీపీ సీవీ ఆనంద్ సమర్థ నాయకత్వం అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం మే 09, 2026

## స్టేడియంలో పొన్నం జన్మదిన వేడుకలు.





**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మే 8**
రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు తెలంగాణ కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు బాల భవన్ చిన్నారులు యోగ శిక్షకులు క్రీడాకారులు వివిధ క్రీడా సంఘాల బాధ్యులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్స్ పంపకం చేశారు. తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘ నాయకుడిగా రాజకీయాల్లో చేరి అంచలంచెలుగా మంత్రిగా ఎదిగిన పొన్నం ప్రభాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సిద్దిపేట జిల్లాలో క్రీడల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో పొన్నం మరింత ఉన్నత పదవులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్యా ఉపాధ్యయ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు లు బాబు శ్రీనివాస్ గౌడ్, ఆడెపు శ్రీనివాస్, ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ ఉపాధ్యక్షులు గంపల శ్రీనివాస్ జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి స్వరూప చారి సంయుక్త కార్యదర్శి ఆనంద కిషోర్ ఏ ప్రశాంత్ బాల భవన్ డైరెక్టర్ మంజుల శిక్షకులు రాధాకృష్ణ పవన్ కుమార్ సంపత్ కుమార్ సాయి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో పాల్గొన్న పి జె టి ఏయు అధ్యాపకులు శమహ దేవప్ప ప్రిపరేషన్ పుష్పవల్లి




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మే 8**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామంలో శుక్రవారం నాడు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చిరొట్ట పంటల ద్వారా యూరియా సక్రమ వినియోగం, పంటల వైవిధ్యీకరణ, పురుగుమందుల హానికర ప్రభావాలు, వరి--కూరగాయల్లో విత్తన శుద్ధి, వేప ఆధారిత స్ప్రేలు, డ్రిప్ సాగు ద్వారా నీటి సంరక్షణ, డ్రమ్ సీడర్ విధానం, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.వరి సన్నరకాల పైన అవగాహన, సేంద్రీయ వ్యవసాయం మీద అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పి జె టి ఏ యు అధ్యాపకులు శమహదేవప్ప శాస్త్రవేత్తలు, పుష్పవల్లి (ప్రొఫెసర్) పాల్గొన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారిని చంద్రవేణి , మానేపల్లి గ్రామ సర్పంచ్ సోమప్ప,వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు పాల్గొన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి



**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట 8**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంశెట్టిపల్లి కాలన్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం శుక్రవారం నాడుశెట్టిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా,,టి ప్రభాకర్ రెడ్డి ప్రొఫెసర్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయంలో రసాయన ఎరువులు పురుగులు మందులు అధికంగా వాడడం వలన నేల ఆరోగ్యం దెబ్బతిని పంట దిబ్బడలు తగ్గిపోతున్నాయి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు కోళ్ల ఎరువు మరి గొర్రెల ఎరువు అధికంగా వేసుకొని యూరియా వాడకం తగ్గించుకోవడం ద్వారా పురుగులు తెగుళ్ల ఉధృతిని తగ్గించుకోవచ్చని సూచించారు డాక్టర్ డి విజయలక్ష్మి శాస్త్రవేత్త మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వారి పంటలు క్వింటాలకు 500 రూ,,బోనస్ పొందాలంటే సన్నగింజ రకాలైన కెఎన్ఎమ్ 1638, సాంబ మసూరి ,సిద్ధి జై శ్రీరాం లాంటి రకాలను సాగు చేసుకోవాలని సూచించారు మన ప్రాంతంలో అధికంగా సాగు చేస్తున్న వరి పంటకు ప్రత్యామ్నాయాంగ ఉద్యాన పంటలైన ఆయిల్ ఫామ్, మామిడి లాంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారి ఉత్తం కుమార్, గ్రామ సర్పంచ్ శేఖర్ 68 మంది రైతులతో పాల్గొన్నారు

## ఆపదలో అండగా... సేవల్లో మిన్నగా రెడ్‌క్రాస్

**అవసరంలో ఆదుకునే చేయి... రెడ్‌క్రాస్ సేవా స్ఫూర్తి**
**ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

సమాజంలో ఆపద సమయంలో ముందుండి సేవలు అందిస్తూ మానవత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సంస్థ రెడ్‌క్రాస్ అని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటం, విపత్తుల సమయంలో సాయం అందించడం, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా రెడ్‌క్రాస్ విశిష్ట సేవలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా మానవతా సేవలకు ప్రతీకగా నిలిచిన రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనాంట్ జయంతి సందర్భంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకలు విజయవాడలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. సమాజంలో మానవత్వాన్ని నిలబెట్టే సంస్థగా రెడ్ క్రాస్ విశేష పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, వైద్య సేవలు, పేదలకు సహాయం వంటి కార్యక్రమాల ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తోందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ డా. జి.సమరం మాట్లాడుతూ యువతలో రక్తదానంపై అవగాహన పెంచుతున్నట్లు తెలిపారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, ప్రాథమిక చికిత్సకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ల్గ÷స్ ఛైర్మన్ డా. వెలగా జోషి మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు కేవలం వైద్యరంగానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను పెంపొందించే దిశగా కొనసాగుతున్నాయని అన్నారు. కార్యదర్శి చిట్టిబాబు సంస్థ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు.

## వీణవంకలో ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలు

**కరపత్రం ప్రతినిధి వీణవంక మే 8**
కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి.
ఈ సందర్భంగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ ప్రస్థానం విద్యార్థి దశ నుంచే ప్రజాసేవకు అంకితమైందని కొనియాడారు. కళాశాల కన్వీనర్‌గా ప్రారంభమైన ఆయన రాజకీయ జీవితం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు ఎదిగి విద్యార్థి లోకానికి విశేష సేవలు అందించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అనేక కీలక పదవులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే



నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.
ఉమ్మడి కరీంనగర్ ఎంపీగా పనిచేసిన సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల మన్ననలు పొందారని నాయకులు గుర్తు చేశారు. ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను ఆదర్శ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయడంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాత్ర విశేషమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటులో తెలంగాణ వాణిని బలంగా వినిపిస్తూ, పెప్పర్ స్ప్రే ఘటనలో కూడా ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం పోరాడిన ధైర్యవంతుడైన నాయకుడు పొన్నం ప్రభాకర్ అని ప్రశంసించారు.
ప్రస్తుతం తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా ఆయన పేరు నిలిచిందన్నారు. వీణవంక మండల ప్రజల తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు మేకల ఎల్లారెడ్డి, పానుగంటి మధుకర్, పంజాల సతీష్, చిన్నాల ఐలయ్య, డైరెక్టర్ కామిడి శ్రీపతి రెడ్డి, మాదాసు సునీల్, నాయకులు ఉపేందర్ రెడ్డి, అలె మధుసూదన్, ఎల్కపల్లి లక్ష్మణ్, పల్లెర్ల కిరణ్, మల్లారెడ్డి, గాజుల శ్రీనివాస్, రాచపల్లి సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో అత్యాధునిక "స్వామి కంటి దావాఖాన" ప్రారంభం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 8**
హైదరాబాద్, వరంగల్‌కు దీటుగా ఆధునిక వైద్య సేవలు -- ఉచిత కంటి పరీక్షలు, అద్దాల పంపిణీతో ప్రజల్లో ఆనందం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో వైద్య రంగానికి మరో కొత్త అధ్యాయం చేరింది. పట్టణంలోని గాంధీ చౌరస్తా సమీపంలో, జమ్మికుంట బస్టాండ్ ఎదురుగా అత్యాధునిక సాంకేతిక పరికరాలు, నూతన ఆపరేషన్ టెక్నాలజీలు, నైపుణ్యం కలిగిన వైద్యులతో ఏర్పాటు చేసిన "స్వామి కంటి దావాఖాన"ను ఘనంగా ప్రారంభించారు. ఈ ఆసుపత్రి ప్రారంభంతో జమ్మికుంట ప్రజలకు హైదరాబాద్, వరంగల్ స్థాయి కంటి వైద్య సేవలు ఇకపై స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయి.
ఈ ఆసుపత్రిని డాక్టర్ నాగరాజ్, హరికృష్ణ, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, జమ్మికుంటలోనే నాణ్యమైన వైద్య సేవలు పొందేలా ఈ దావాఖానను తీర్చిదిద్దినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆధునిక యంత్రాంగం, అత్యాధునిక స్కానింగ్ పరికరాలు, సురక్షిత ఆపరేషన్ థియేటర్లు, అనుభవజ్ఞులైన వైద్య సిబ్బందితో ఆసుపత్రిని ఏర్పాటు చేయడం విశేషం.
ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కంటి సంబంధిత అన్ని రకాల సమస్యలకు ఒకే చోట చికిత్స అందించే విధంగా ఆసుపత్రిని అభివృద్ధి చేశామని తెలిపారు.





ముఖ్యంగా నైపుణ్యం కలిగిన వైద్యుడు డాక్టర్ అహ్మద్ అలీ మొమ్మద్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా చేపడతామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ కే తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ వెంగళ హేమంత్ రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజేశ్వరయ్య, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. వైద్య రంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆసుపత్రి సేవలను అభినందించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగురి ప్రశాంత్ కుమార్ దిలీప్, వైస్ చైర్మన్ ముంతాజ్ ఆలీ, 30వ వార్డు కౌన్సిలర్ చందా రాజు, చింతల శ్రీనివాస్, జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్, జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్సింగ్ శ్రీనివాస్, అంజి, నరేందర్, నసీరుద్దీన్, మధుసూదన్ రెడ్డి, రాజేందర్, రఘుబాబు, రఘుపతి, రాధాకృష్ణ, గణేష్ తదితరులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.
ప్రారంభోత్సవం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు ఉచిత ఓపీ సేవలు అందించి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేయడం విశేషంగా నిలిచింది. స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఈ వైద్య సేవలను వినియోగించుకున్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ సేవలను ప్రారంభించినట్లు మేనేజ్‌మెంట్ తెలిపింది.
హరికృష్ణ ఆధ్వర్యంలోని ఆసుపత్రి మేనేజ్‌మెంట్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత ఆధునిక పరికరాలు తీసుకువచ్చి జమ్మికుంట ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా నాణ్యతతో కూడిన చికిత్స అందించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

## ఆకాశవాణి వాకథాన్ విజయవంతం

- ఆకాశవాణి సేవలు అద్వితీయం
- స్టేషన్ హెడ్ ఇల్లందుల రవికుమార్
- రైతన్నకు చేరువలో ఆకాశవాణి
- అడిషనల్ డైరెక్టర్ డా. ఆర్. ఉమా రెడ్డి


**కరపత్రం ప్రతినిధి హనుమకొండ:**
ఆకాశవాణి వాకథాన్ విజయవంతం అయ్యిందని ఆకాశవాణి వరంగల్ కేంద్రం కార్యక్రమ నిర్వహణ అధికారి, ప్రోగ్రాం హెడ్ మరియు స్టేషన్ ఇంచార్జ్ ఇల్లందుల రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఆకాశవాణి 90 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శు క్రవారం ఉదయం వాక్ థాన్ నిర్వహించారు.ఆకాశవాణి ప్రాంగణం నుంచి ప్రారంభమైన వాక్ థాన్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వరకు సాగి మళ్లీ ఆకాశవాణిని చేరుకున్నదన్నారు.విపత్కర పరిస్థితుల్లో సైతం ఆకాశవాణి సేవలు అద్వితీయమన్నారు.స్థానికంగా ఉన్నటువంటి కవులు, రచయితలు,కళాకారులు




మరియు వివిధ విభాగాల్లో పని చేస్తున్నటువంటి ప్రతిభావంతులతో, నిష్ణాతులతో పలు రకాల కార్యక్రమాలను అందించి వరంగల్ ఆకాశవాణి అందరి మన్ననలు పొందిందని అన్నారు.ఆకాశవాణి వరంగల్ కేంద్రానికి దేశంలోనే ప్రత్యేక స్థానం ఉందని, స్థానికంగా ఉన్నటువంటి ఎంతోమంది మేధావులు సైతం ఆకాశవాణి ద్వారా పలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతం అయ్యారని,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆకాశవాణి సేవలు అద్వితీయమని కొనియాడారు.90 వసంతాల వేడుకల్లో గత 11 నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలను వాక్ థాన్ ద్వారా ప్రజలకు పునరంకితం కావాలని ఆశయంతో ఉన్నామని,జూన్ 8వ తేదీ వరకు ఇటువంటి వినూత్న ,సృజనాత్మక కార్యక్రమాలు మరెన్నో శ్రోతలకి అందించనున్నామని తెలిపారు.గౌరవ అతిథిగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహసంచాలకులు డాక్టర్ ఉమా రెడ్డి హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆకాశవాణి అనేక కార్యక్రమాలను రైతులకు చేరువ చేయడంలో ఇక్కడ ఉన్నటువంటి శాస్త్రవేత్తలు, అధికారులు ఎంతగానో తోడ్పడుతున్నారని, మునుముందు రైతులకు మరిన్ని కార్యక్రమాలు అందించాలని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం పి.ఆర్.ఓ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనీ ఆకాశవాణితో తన చిరకాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకాశవాణి సిబ్బంది శ్రీనివాస్,శివ,నరేష్,విజయలక్ష్మి,శ్రీనివాసరాజు,శ్రీనివాస చారి,ఉషశ్రీ,,రామ్మూర్తి,రామ్మోహన్,అనిల్ ప్రసాద్ తో పాటు వ్యాఖ్యాతలు,విశ్రాంత ఉద్యోగులు,శ్రోతలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా ఇల్లందకుంట దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 8**
ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖల మాత్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల తిరుపతిరెడ్డి జిల్లా కార్యదర్శి కనుమల్ల రామకృష్ణ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం ఇల్లందకుంట మండల



కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు పొన్నం ప్రభాకర్ ని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఎంపీ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను



అందించిన ఘనత పొన్నం ప్రభాకర్ దని, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆదర్శ స్టేషన్ గా అభివృద్ధి చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ ది. ఎంపీ గా పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించి, పెప్పర్ స్ప్రే కు గురై ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన నాయకుడు పొన్నం ప్రభాకర్ ని తెలిపారు. తెలంగాణ లో ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడు పొన్నం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పెద్ది శివకుమార్ కోడం రజిత రఘుపతి రెడ్డి ఆరే రమేష్ రెడ్డి గూడెపు ఓదెలు గొడుగు మానస గుండారపు సాయికుమార్ మీస రాజయ్య మేడద తిరుపతి రెడ్డి గోరుకుంట్ల స్వామి మూడేళ్ల రమేష్ మారేపల్లి వేణు మంకు ఐలయ్య భోగం పృథ్వీరాజ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి జక్కు కుమారస్వామి శాతాల మధు మోతుకూరి శ్రీనివాస వెంకటేషతదితరులు పాల్గొన్నారు.